ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4

Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 102-L (NS)**

**Code No. : 102-L (NS)**

# ಡಿ.ಇಡಿ. ಪ್ರಥಮ ವರ್ಷ

# D.Ed. FIRST YEAR

**ಶಿಕ್ಷಣ**

**EDUCATION**

# ಮೂಲ ಪರಿಕಲ್ಪನೆಗಳ ಪರಿಚಯ

# INTRODUCTION TO BASIC CONCEPTS

(తెలుగు భాషాంతర)

(Telugu Versions)

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**

**(New Syllabus)**

ದಿನಾಂಕ : 16. 05. 2019 ]

Date : 16. 05. 2019 ]

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60

Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*

*Register Number of the Candidate*

**భాగము - I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమెనది. ఏదేని సరెన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. పాఠశాల విద్యావ్యవస్థ యొక్క ప్రముఖ కేంద్రబిందువు మరియు ప్రథమ ప్రాముఖ్యత ఇది
   (A) విద్యా గమ్యాలు మరియు లక్ష్యాలు
   (B) నిరంతర మరియు సమగ్ర మూల్యాంకనం
   (C) విద్యావిధానంలో బోధనా పద్ధతులు
   (D) అభ్యసనా పరికరాలు

2. శిశువును సామాజీకరణం చేసెడి మొదటి సంస్థ
   (A) సమవయస్కులు (B) కుటుంబం
   (C) బడి (D) సమాజం

3. హారిణి 10 సం॥ పాప. ఈమె మూర్త సన్నివేశాలలో సంకేతాలను తార్కిక రూపంలో ఉపయోగించెది సామర్థ్యంగల్గివుంది. అయిన హరిణి ఈ కింది ఏ బౌద్ధిక ఎదుగుదల దశలో ఉంది

(A) కార్య-పూర్వపు దశ　　(B) నియత కార్యాల దశ

(C) మనో-చలనాత్మక దశ　　(D) మూర్త కార్యాల దశ

4. రెండుకెంటె ఎక్కువ వర్గాల (తరగతుల) విద్యార్థులకు ఏకకాలంలో ఒకే తరగతిగదిలో బోధించేదే

(A) ఏకోపాధ్యాయ బోధన　　(B) సహాధ్యాయుల బోధన

(C) బహువర్గ బోధన　　(D) సహకార అభ్యసన

5. శిశువుయొక్క సమస్యలు, భావనలు, కల్పనలు మరియు అసహనాన్ని వెలిబుచ్చుటకు అవకాశంగల క్రీడ

(A) సంకేతాల క్రీడ　　(B) నాటకీయ క్రీడ

(C) పరిచయాత్మక క్రీడ　　(D) మార్పు (సరోగేట్) ఆట

6. I. విమర్శనాత్మక జ్ఞానం అనగా అమూర్త ఆలోచనా విధానం.

II. సృజనాత్మక జ్ఞానం అనగా సన్నివేశానికి తాగినట్టు సర్దుకుపోవడం.

III. అనుభవనాత్మక జ్ఞానం అనగా క్రొత్త అనుభవాలను నిభాయించడం.

జ్ఞానానికి సంబంధించి పె ఏ నిర్వచనం సరెనది ?

(A) II మాత్రం సరి　　(B) II మరియు III

(C) I మరియు III　　(D) I మాత్రం సరి

7. ఉపాధ్యాయులుడొకరు తరగతిలో కదిలెడి, ప్రయోగంచేసెడి చేతి నాటంచూపెడి కృత్యాలను ఎక్కువగా ఉపయోగిస్తాడు. అతను కింది ఏ విధమెన అభ్యసనార్థులకు అభ్యసనను అనుకూలింపచేయుచున్నాడు

(A) స్పర్శాత్మక అభ్యసనార్థికి　　(B) వీక్షణా అభ్యసనార్థికి

(C) వినికిడి అభ్యసనార్థికి　　(D) రాతపూర్వక అభ్యసనార్థికి

8. రాజ్యాంగపు 21A నిబంధన ప్రస్తావించెడి అంశం

(A) భారతదేశపు సార్వభౌమత్వం, ఏకతను సంరక్షించుట

(B) ప్రభుత్వపు ధనసహాయం పొందిన ఏదేని విద్యాసంస్థ ఏ మతపరమెన బోధన చేయరాదు

(C) విద్య 6 నుండి 14 సం॥ లోపు పిల్లల ప్రాథమిక హక్కు

(D) కేంద్ర ప్రభుత్వం మతం, లింగం ఆధారంగా ఏ ప్రజకూ కూడా విపక్షత చూపరాదు

9. పాఠశాల వ్యవస్థలో సమాజపు యాజమాన్యాన్ని పొందుపరచుకున్న భారతదేశపు విస్తారమైన కార్యప్రణాళిక
   (A) జిల్లా ప్రాథమిక విద్యా ప్రణాళిక (B) సర్వశిక్షా అభియాన్
   (C) నలి-కలి (D) పడే భారత్ భడే భారత్

10. అంతస్తుల తేడాలను అనగా సంపద మరియు అధికారంలోని తేడాలను సూచించుటకు సమాజశాస్త్రి
    (A) సాంస్కృతిక – ఆర్థిక స్థానమానము
    (B) సామాజిక – రాజకీయ స్థానమానము
    (C) సామాజిక – ఆర్థిక స్థానమానము
    (D) సాంస్కృతిక – భావనాత్మక స్థానమానము

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. బాల్యావస్థ చివరి కాలాన్ని ( Late childhood ) నిర్లక్ష్యపు వయస్సు అని ఎందుకు పిలుస్తారు ?

12. అభ్యసనాగతి ( Learning pace ) అనగానేమి ?

13. శ్రవణదోషంగల శిశువుకు ఆహ్లాదకర వాతావరణాన్ని మీరెట్లు సృష్టించగలరు ?

14. జిల్లా ప్రాథమిక విద్యా ప్రణాళిక ( DPEP ) యొక్క *నాలుగు* ఉద్దేశాలను తెల్పండి.

15. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల పిల్లల సమస్యలకు సంబంధించి నేషనల్ ఫోకస్ గ్రూప్ యొక్క పొజిషన్ పేపర్ యొక్క *రెండు* సిఫారసులను పట్టీ చేయండి.

16. RTE చట్టం 2009 యొక్క ప్రాముఖ్యత ఏమిటి ?

17. భారతదేశం పిల్లలకు ప్రాథమిక హక్కులను కల్పించుటలో తన కర్తవ్యాన్ని చక్కగా నిర్వర్తించిందనుటకు *రెండు* సూచికలను ( Indicators ) పట్టీచేయండి.

18. శిశువు యొక్క సామాజీకరణంలో సంస్కృతియొక్క పాత్రను వివరించండి.

## భాగము - III

కింది ప్రతి ప్రశ్నకు పర్యాయ ప్రశ్న ఇవ్వడమైనది వాటిలో **(a)** లేదా **(b)** లలో ఒకదానికి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) జాతీయ విద్యా ప్రణాళికా చట్రం 2005 ( NCF 2005 ) లో తెల్పినట్లు *నాలుగు* విద్యా గమ్యాలను పట్టీచేసి, ఏవేని *రెండింటిని* వివరించండి.

*లేదా*

    b) జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2009 ( NCFTE 2009 ) లో తెలిపినట్లు ఉపాధ్యాయుల *నాలుగు* లక్షణాలను పట్టీచేసి, ఏవేని *రెండింటిని* వివరించండి.

20. a) "పాఠశాల పరిసరంలో సామాజికీకరణం యొక్క ప్రముఖ అంశమనగా ఉపాధ్యాయ విద్యార్థి సంబంధం" ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

*లేదా*

b) "సమాజం మరియు సమూహ మాధ్యమం ఒక శిశువుకు సామాజికీకరణంలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తాయి." విశ్లేషించండి.

21. a) విద్యా సమాజశాస్త్రం యొక్క వ్యాప్తిని వివరించండి.

*లేదా*

b) ఆధునిక మరియు కలుపుగోలు విధానాల నడుమ తేడాలేమిటి ?

22. a) వీక్షణా అభ్యసనానార్థులు మరియు స్వర్శాత్మక అభ్యసనార్థులకు బోధనా తంత్రాలను ఎలా సమకూర్చగలరు ?

*లేదా*

b) మూర్త కార్య దశలోని విద్యార్థులకు ఏవిధమైన కృత్యాలను సమకూర్చగలరు ?

23. a) "కౌమార దశ ఆదర్శప్రాయపు కాలం" ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

*లేదా*

b) "పిల్లల బాల్యావస్థ వారి తల్లదండ్రులకు సమస్యా కాలం" ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

24. a) పిల్లల సామాజిక ఎదుగుదలలో క్రీడల పాత్రను వివరించండి.

*లేదా*

b) నిర్మాణవాదపు సిద్ధాంతాలను వివరించండి.

25. a) "ఋణాత్మక మనోవిధానం కలుపుగోలు తనంనకుగల అతిపెద్ద అడ్డంకి." ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

*లేదా*

b) "ఒక భిన్నత్వం కలుపుగోలు తనం తరగతిలో ఒక విధమైన సంపన్మూలమేకాని సమస్యకాదు" ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

26. a) ప్రతిభావంతులైన విద్యార్థులకు అభ్యసనను మరింత ఆసక్తికరంగా, మరింత సమంజసంగా చేయుటకు మీరు చేపట్టెడు ఐదు చర్యలను తెల్పండి.

*లేదా*

b) షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల పిల్లలకు విద్యలో మరింత లీనమగునట్లు చేయుటకు మీరు చేపట్టెడి ఐదు చర్యలను తెల్పండి.